



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

మంగళవారం 20 మే 2025 - పేజీలు 8

# నారా లోకేశ్‌కు లైన్ క్లియర్ ..

- మహానాడులో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం
- కుటుంబ సమేతంగా ఢిల్లీ పర్యటనలో అంతు పట్టని ఆంతర్యం
- అన్ని వ్యవహారాల్లో పట్టు సాధించేలా లోకేష్ కు అవగాహన కల్పిస్తున్న చంద్రబాబు
- పార్టీలో తనదైన ముద్ర వేసుకుంటున్న నారా లోకేష్
- వ్యూహాత్మకంగా లోకేష్‌కు అవగాహన కల్పిస్తున్న బాబు
- ఏం పట్టం కట్టబోతున్నారు?

**తెలుగుదేశం పార్టీ రాజకీయాలు వేగంగా మారుతున్నట్లు తెలుస్తోంది. ఈనెల చివరిలో జరగబోయే తెదేపా మహానాడు వేడుకల్లో రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి , యువ నాయకుడు నాడా లోకేష్ కు పార్టీలో ప్రధాన బాధ్యత నిర్వహించే అప్పగించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లైన్ క్లియర్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు చంద్రబాబు నాయుడు వ్యూహరచన చేస్తున్నట్లు అవగాహతమవుతోంది. మంత్రి నారా లోకేష్ ఇటీవల కుటుంబ సమేతంగా ఢిల్లీ పర్యటనలు చేసి ప్రధాని నరేంద్ర మోడీతో పాటు పలువురు కేంద్ర మంత్రులను కలవటం వెనుక భారీ వ్యూహం ఉందని తెదేపా నేతలు భావిస్తున్నారు. మహానాడులో కీలకమైన. నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ప్రధాని మోడీ లోకేష్ ని ఢిల్లీ వచ్చి తనను కలవమని ఆహ్వానించినట్లు తెదేపా వర్గాలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డైరెక్షన్లో మంత్రి నారా లోకేష్ పార్టీలో, ప్రభుత్వంపై పట్టు సాధించే విషయంలో ఇప్పటికే చాలావరకు సఫలీకృతులయ్యారని చెబుతున్నారు. తెదేపాలో ఏం జరగాలన్నా నారా లోకేష్ అనుమతి తప్పనిసరి అని ప్రచారం సాగుతోంది. కేంద్ర పెద్దలతో ఎలా ఉండాలి? మిత్రపక్షలతో సమన్వయం ఇలా చేసుకోవాలి? సొంత పార్టీలో సీనియర్లతో ఎలా మెలగాలి? ఎవరితో ఎప్పుడు, ఎలా, ఎక్కడ భేటీలు నిర్వహించి అన్ని వర్గాలతో తలలో నాలుకలా. ఎలా మెలగాలో కూడా చంద్రబాబు నాయుడు లోకేష్ కి అవగాహన కల్పిస్తున్నట్లు తెలుస్తోంది.**

- గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఢిల్లీ పర్యటన వెనుక భారీ వ్యూహం! మరో పది రోజుల్లో జరిగే మహానాడులో కీలక బాధ్యతలు తీసుకుంటారని టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయన ప్రధాని మోదీతోపాటు కేంద్రంలోని కీలక నేతలతో భేటీ అవుతున్నారని అంటున్నారు. టీడీపీ యువనేత నారా లోకేశ్ పట్టాభిషేకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు లైన్ క్లియర్ చేస్తున్నారా? ప్రధాని నరేంద్ర మోదీని కుటుంబ సమేతంగా లోకేశ్ కలవాడానికి ప్రధాన కారణం ఉందా? ప్రధాని మోదీయే రమ్మనమని లోకేశ్ ను ఆహ్వానించారని ప్రచారం చేస్తున్నా, ప్రధానితో భేటీ వెనుక చాలా పెద్ద కారణమే ఉందంటూ జరుగుతున్న ప్రచారం ఆసక్తి రేపుతోంది. ప్రస్తుతం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న లోకేశ్.. మరో పది రోజుల్లో జరిగే మహానాడులో కీలక బాధ్యతలు తీసుకుంటారని టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయన ప్రధాని మోదీతోపాటు కేంద్రంలోని కీలక

మిగతా 3లో



## రాష్ట్రంలో మహిళా హక్కులను కాపాడుతా

- రాష్ట్ర మహిళా కమిషన్ కు మంచి పేరు తెస్తా
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన రాయపాటి శైలజ
- మహిళ హక్కులు కాల రాస్తే కఠిన చర్యలు
- మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే సహించం



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో ఏ ఒక్క మహిళకు అన్యాయం జరిగినా, వారి హక్కులను కాలరాసేందుకు ప్రయత్నించినా కఠిన చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా రాయపాటి శైలజ మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారతే ధ్యేయంగా, రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని తెలిపారు. గత ఐదేళ్లలో మహిళా కమిషన్ లో ఫిర్యాదులను పట్టించుకోలేదని, పాత ఫిర్యాదుల దుమ్ముదులిపి ఫిర్యాదు చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని హామి ఇచ్చారు. అవసరమైతే జాతీయ మహిళా కమిషన్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియా వేదికగా మహిళలపై అసభ్య పోస్టులు పెడుతున్నారని, వారు తమ తీరు మార్చుకోవాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని శైలజ

మిగతా 3లో


## ఇళ్ల నిర్మాణాల్లో నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- ఇంచార్జ్ కలెక్టర్ భార్గవ్ తేజ ఆదేశం
- ఇళ్ల నిర్మాణం, లే అవుట్ లు, రైస్ కార్డులు, ఉపాధి పనులపై సమీక్ష

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :

జిల్లాలోని హౌసింగ్ లే అవుట్లలో ఇళ్ళ నిర్మాణాలు ప్రతివారం నిర్దేశించిన లక్ష్యాలు అధిగమించేలా హౌసింగ్ అధికారులను సమన్వయం

మిగతా 3లో



# "మే 31నుండి కౌండిన్య ఐఏఎస్ అకాడమీలో బ్యాంకు ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ "

## - డాక్టర్ ఇ .వి.నారాయణ



గుంటూరు మేజర్ న్యూస్ :

పేద, మధ్యతరగతి యువత ఉద్యోగాల సాధనే లక్ష్యంగా స్థాపించబడిన "కౌండిన్య ఐఏఎస్ అకాడమీ" ఆధ్వర్యంలో బ్యాంక్, ఆర్ .ఆర్. బి, ఎస్.ఎస్.సి ఉద్యోగాల పట్ల ఆసక్తిగల నిరుద్యోగులకు ఆయా ఉద్యోగాల పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నట్లు కౌండిన్య ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ ఇ.వి .నారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామ శివారులో గల కౌండిన్యపురంలో ప్రత్యేకంగా పోటీ పరీక్షల శిక్షణార్థం,సేవా దృక్పథంతో నిర్మించిన కౌండిన్య ఐఏఎస్అకాడమీ భవనంలో మే 31వ తేదీ నుండి కోచింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఈ పోటీ పరీక్షల కోచింగ్ లో ఆయా పాఠ్యాంశాలలో విశేష అనుభవం గల నిష్ణాతులైన అధ్యాపకులు శిక్షణా తరగతులలో పాల్గొంటారన్నారు. శిక్షణకు వచ్చే అభ్యర్థులు తప్పనిసరిగా క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు .ఉద్యోగం సాధించాలనే ఏకైక లక్ష్యం గలవారే సంప్రదించాలన్నారు. మహిళా అభ్యర్థులకు ఉచిత నివాస వసతి కల్పిస్తామన్నారు. ఆసక్తిగల వారు పై చిరునామాలో గల కౌండిన్య ఐఏఎస్అకాడమీలో గాని,మొబైల్ నెంబర్..9966112933లో గాని సంప్రదించవచ్చునని డాక్టర్ ఇ. వి.నారాయణ ఆ ప్రకటనలో కోరారు.

# ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు

## - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :

గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్‌లో ప్రజలు ఇస్తున్న ఆర్జీలను భాధ్యతగా అధికారులు సమగ్రంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 24 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న ఆర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలని, ఆయా ఆర్జీలను ర్యాండమ్ గా క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తామన్నారు. అర్జీలు బియండ్ ఎస్–ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు ఆర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, రోడ్ల ఆక్రమణ వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రజలు జిఎంసి కార్యాలయానికి వస్తున్నారని, అవి స్థానికంగానే పరిష్కారం చేయాలన్నారు. ప్రజల నుండి అందే అర్జీలు, ఫిర్యాదుల నమోదుకి ప్రతి విభాగంలో ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కు 40 ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 23, ఇంజినీరింగ్ విభాగం 5, రెవెన్యూ విభాగం 9, ప్రజారోగ్య విభాగం 3 ఫిర్యాదులు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, డిసిపి సూరజ్, ఉపా సెల్ పిఓ రామారావు, మేనేజర్ బాలాజీ బాష తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య ఆశయాలను, లక్ష్యాలను కొనసాగించాలి

## - సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు



గుంటూరు మేజర్ న్యూస్ :

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, ఆదర్శనేత అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను, లక్ష్యాలను కొనసాగించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా 2/7 బ్రాడిపేటలోని సిపియం జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సిపియం సీనియర్ నాయకులు ఎన్.వేణుగోపాలరావు, ఎమ్.డి అక్బర్‌లు పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పాశం రామారావు మాట్లాడుతూ కామ్రేడ్ సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో జన్మించి తన జీవితాంతం పేదల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో తనవంతు పాత్ర నిర్వహించారు. శాసన సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా ప్రజల వాణిని చట్ట సభల్లో ఎలుగెత్తిచాటారన్నారు. దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం అతివాద, మితవాద విచ్ఛిన్నకర శక్తులకు గురైన సమయంలో సిపియం పార్టీని నిర్మించి అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించారు. వీరతెలంగాణ సాయుధపోరాటినికి నాయకత్వం వహించి పేదలకు భూపంపిణీ చేసే కృషిలో కీలకపాత్ర పోషించారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, చిన్న ప్రాజెక్టుల ప్రాధాన్యతను నొక్కిచెప్పారు. విశాలాంధ్రలో ప్రజారాజ్యం కావాలని విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా పోరాటం నడిపారన్నారు.ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.నళినికాంత్, జిల్లా నాయకులు బి.లక్ష్మణరావు, ఎమ్.ఎ.చిష్టీ, బి.సుధాకిరణ్, వై.కృష్ణకాంత్, బి.ముత్యాలరావు, ఎ.కళ్యాణి, వివిధ ప్రజాసంఘాల నాయకులు ఎమ్.కళాధర్, ఎమ్.హనుమంతరా వు, కాకుమాను నాగేశ్వరరావు, కాపుశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాల మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా మరీదు రామయ్య ఏకగ్రీవం



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా మంచి కల పూడి ఎంపిటిసి సభ్యులు మరీదు రామయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల్ పరిషత్ ఉపాధ్యక్షుల ఎన్నికలు అధికారి శంకర్ నిర్వహించారు .మండలంలోని 18 మంది ఎంపీటీసీలకు గాను 9 మంది తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీలు హాజరయ్యారు. సమావేశానికి. సరిపడ సభ్యులు హాజరు కావడంతో మండల పరిషత్ ఉపాధ్యక్షుల ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికకు వైఎస్ఆర్సిపి ఎంపిటిసిలు దుమ్మా కొట్టారు. తెలుగుదేశం పార్టీ. మంచికలపూడి గ్రామ ఎంపీటీసీ సభ్యులు రామయ్య పేరును తుమ్మపూడి ఎంపీటీసీ వాసిరెడ్డి లక్ష్మీదేవి ప్రతిపాదించగా ఈమని ఎంపిటిసి సాయి చైతన్య బలపరిచారు. ఉపాధ్యక్ష పోటీ. లో రామయ్య ఒక్కరే. ఉండడంతో మెజార్టీ తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరీదు రామయ్య ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి శంకర్ ప్రకటించారు. ఎన్నికల ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. మండల ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మరీ రామయ్యను ఎన్నికల అధికారి శంకర్ ,ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, ఎంపీపీ షేక్. జబీన్, పుష్పగుచ్చం అందజేసి రామయ్యను అభినందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు .మండల పార్టీ అధ్యక్షురాలు కేసం.నేని శ్రీ అనిత ,మాజీ ఎంపీపీలు వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, ఉన్నం ఝాన్సీ రాణి, డి సి చైర్మన్ జి .అనిల్ కుమార్, ఎంపిటిసిలు మధుబాబు, పి. సాయికృష్ణ, శివకుమార్, అశోక్ , పార్టీ నాయకులు అధికారులు ,ఎన్నికైన మండల పరిషత్ ఉపాధ్యక్షులు మరీదు రామయ్యను అభినందించారు.

# నేటి యువత సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి




పెదకాకాని, మేజర్ న్యూస్:

నేటి యువత సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని పని చేయాలని , అదే ఆయనకు మనము ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం పెదకాకాని మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ అన్నారు. సోమవారం పెదకాకాని సిఐటియు కార్యాలయంలో జి. రాజా రమేష్ అధ్యక్షతన జరిగిన సుందరయ్య వర్ధంతి సభలో నన్నపనేని శివాజీ మాట్లాడుతూ సుందరయ్య లాంటి వ్యక్తులు చాలా అరుదుగా జన్మిస్తారని అన్నారు. పిల్లలు పుడితే ప్రజల కోసం పని చేయడానికి అవరోధంగా ఉంటుం దని తానే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నారన్నారు. పార్లమెంటుకు సైకిల్ పై వెళ్ళే వారని, ప్రజల సమస్యలను పూర్తిగా అధ్యయనం చేసి వెళ్ళే వారని అన్నారు. సుందరయ్య ఏ ప్రశ్న వేస్తారోనని అధికార పక్షం భయపడేదని అన్నారు. పేదలకోసం ప్రక్క టౌన్ కు వెళ్ళి సరుకులు తీసుకువచ్చి అసలు ధరకు అందచేసేవారని అన్నారు.కుల నిర్మూలన కోసం పేదల కోసం కూలిపోరాటాలు, ఇండ్ల స్థలాల పోరాటాలు, తెలంగాణ రైతాంగసాయుధ పోరాటం,భూస్వామ్య దోపిడి పీడనలకు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసంవర్గ పోరాటాలు అనేకమైన పోరాటాలు చేశారని అన్నారు .తన ఆస్తిని పేదలకు పంచిపెట్టారన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో ముఖ్యపాత్ర పోసించిన నాయకులలో సుందరయ్య ముఖ్యుడని అన్నారు. వారు చివరికంటా తన జీవితాన్ని కమ్యూనిస్టుగానే గడిపారని, నిబద్దత, నిరాడంబరంగా ఉండేవారని అన్నారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం సభ్యులు కే. సత్యనారాయణ,శివయ్య బి. సాంబయ్య,ఎస్.నిలాంబరం కే. రాఘవయ్య, సుందరయ్య కాలనీ వాసులు జె.రాజలక్ష్మి కె. పాన కాలు,ఎం. వెంకాయమ్మ,ఏ.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేశ్‌కు లైన్ క్లియర్..

(మొదటి పేజీ తరువాయి)

నేతలతో భేటీ అవుతున్నారని అంటు న్నారు. ప్రస్తుతం మానవ వనరులు, ఐటీ మంత్రిగా ఉన్న నారా లోకేశ్ ప్రభుత్వంలో పూర్తి పట్టు సాధించినట్లేనని చెబుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు డైరెక్షన్ లో పాలనపై అవగాహన పెంచుకుంటున్న లోకేశ్ పార్టీకి భావినేతగా అందరి ఆమోదం పొందినట్లేనంటున్నారు. ప్రస్తుతం టీడీపీలో ఏం జరగాలన్నా, నారా లోకేశ్ అనుమతి ఉండాల్సిందేనని చెబుతున్నారు. ప్రభుత్వ నిర్ణయాల్లోనూ లోకేశ్ ముద్ర స్పష్టంగా కనిపిస్తోందని అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది.

ఇటు రాజకీయంగా, అటు ప్రభుత్వ పరంగా లోకేశ్‌కు సంపూర్ణ అవగాహన ఉండాలని భావిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ అడుగు వెనక్కి తగ్గి, లోకేశ్ తో ముందడు వేయించాలని భావిస్తున్నారని అంటున్నారు. లోకేశ్ ను ప్రధాన నేతగా తీర్చిదిద్దడంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తిగా సమీక్షలు, కొన్ని అధికార కార్యక్రమాలకు మాత్రమే పరిమితమవుతున్నట్లు చెబుతున్నారు. ఇక రాజకీయ నిర్ణయాలు, ఇతర పార్టీలతో స్నేహ సంబంధాలు వంటివి పూర్తిగా లోకేశ్ కే అప్పగించినట్లు చెబుతున్నారు. రాష్ట్రంలో బీజేపీ, జనసేనతో సమన్వయం విషయంలోకానీ, కేంద్రంలో బీజేపీ పెద్దలతో కానీ లోకేశే మంత్రాంగం నడుపుతున్నట్లు ఇటీవల పరిణామాలు తెలియజేస్తున్నాయని అంటున్నారు.

సాధారణంగా ముఖ్యమంత్రి మాత్రమే ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులు, ప్రధానితో భేటీ అవుతుంటారు. ఏదైనా రాష్ట్ర మంత్రి ఢిల్లీ పర్యటనకు వెళితే తమ శాఖ పరిధిలోని అధికారిక కార్యక్రమాలకు మాత్రమే పరిమితమవుతారు. కానీ, రాష్ట్ర మంత్రి హోదాలో ఢిల్లీకి వస్తున్న లోకేశ్ ఏపీ ప్రభుత్వం తరఫున కేంద్రంలో అన్ని శాఖల మంత్రులతోనూ సమావేశమవుతున్నారు. తన రాష్ట్రానికి నిధుల సేకరణతోపాటు ప్రాజెక్టులకు అనుమతి సాధించేలా అడుగులు వేస్తున్నారు. ఇది అధికారిక పనే అయినప్పటికీ అంతర్లీనంగా ఆయా నేతలతో బంధాలు గట్టి చేసుకోవడమనే ప్రధాన టాస్క్ ఉందని అంటున్నారు. రాజకీయాల్లో పదికాలాలు పాటు కొనసాగాలంటే సరైన వ్యూహరచన నైపుణ్యం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారట. అందుకే తన కుమారుడు అన్నిరకాలుగా రాటు దేలాలని కేంద్రంలో పేరుమోసిన నేతల నుంచి రాజకీయ ఎత్తులు నేర్చుకోవాలని సలహాలిస్తున్నారని అంటున్నారు. చంద్రబాబు సూచనలతో దేశ రాజకీయాల్లో డక్కామొక్కీలు తెలిసిన నేతలు అందరితోనూ లోకేశ్ పరిచయాలు పెంచుకుంటున్నట్లు చెబుతున్నారు. ఇవి ఇప్పటికిప్పుడు అవసరమవకపోయినా, భవిష్యత్తులో మేలు చేస్తాయంటున్నారు. మొత్తానికి సమీప భవిష్యత్తులో లోకేశ్ కు పెద్ద బాధ్యతలు అప్పగించడానికి ఇప్పటి నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు లైన్ క్లియర్ చేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు.

# ఇళ్ల నిర్మాణాల్లో నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చేసుకొని ఎంపీడీవో లు , మున్సిపల్ కమిషనర్లు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సంయుక్త కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ హౌసింగ్ ఇళ్ళ లే అవుట్లలో ఇళ్ళ నిర్మాణం, రైస్ కార్డు , ఉపాధి హామీ పథకం పనులపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ మాట్లాడుతూ హౌసింగ్ లే అవుట్లలో ఆశించిన స్థాయిలో ఇళ్ల నిర్మాణాల పురోగతి లేదని, గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని హౌసింగ్ ఏఈ లను సమన్వయం చేసుకొని సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎమినిటీస్ సెక్రటరీల ద్వారా ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. ఇళ్ళ నిర్మాణాలకు అవసరమైన సిమెంట్, ఇనుము అందుబాటులో ఉందని, ఇసుక సైతం సంబంధిత లే అవుట్లోను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. లే అవుట్లలో అప్రోచ్ రోడ్లు లేనందున రోడ్ల నిర్మాణానికి టెండర్లు పిలవాలన్నారు. రూఫ్ లెవల్ లో వున్నంటువంటి ఇళ్ళ నిర్మాణాల స్టేజ్ అప్డేషన్ వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. లబ్దిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా ఋణాలు మంజూరు చేయించి గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రూఫ్ లెవల్ లో ఉన్న ఇళ్ళను లబ్ధిదారులు తక్షణమే పూర్తి చేసుకోనేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఇళ్ళ నిర్మాణాలకు ప్రతివారం నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయటంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద లేబర్ సమీకరణ లక్ష్యాలను సక్రమంగా పూర్తి చేయాలన్నారు. ఇండివిడ్యువల్ పామ్ పాండ్స్ , పిట్స్ టార్గెట్ ను పూర్తి చేయాలన్నారు. ఈ రోజు అనుమతి ఇచ్చిన వారిని వెంటనే గ్రౌండింగ్ చేయించాలన్నారు. ఏ మండలంలో కూడా జీరో ఉండడానికి వెల్లేదన్నారు. రైస్ కార్డు ఏడు రకాల సర్వీసులు ప్రొవైడర్స్ ఇస్తున్నాయి. కొన్ని కేటగిరిలలో వచ్చిన 11,446 సర్వీసెస్ రిక్వెస్ట్ లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఏమైనా కొత్త విషయాలను నోట్ చేసిన వారు అందరికి షేర్ చేయాలని తహశీల్దార్లకు సూచించారు. ఏపి సేవా సర్వీసెస్ పై అందరు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ ఎన్.ఎస్.కే. ఖాజావలి , పీడీ హౌసింగ్ ప్రసాద్, స్టెఫ్ సిఇఓ ఆర్. చంద్ర ముని , పీడీ ఐసీడీఎస్ విజయలక్ష్మీ, పీడీ డ్వామా వి శంకర్, సిపిఓ శేషశ్రీ , జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మీ పాల్గొన్నారు.

# ఉచిత మజ్జిగ పంపిణీ

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**

భగభగ మండుతున్న ఎండలకు గొంతులో కాసిన్ని మంచినీళ్లు పడితే ప్రాణం కాస్త కుదుటపడుతుంది. మరి చల్లని మజ్జిగ తాగితే మరింత ఉపశమనం కలుగుతుందని భావించిన పిడుగురాళ్ల పట్టణానికి చెందిన ప్రముఖ లాయరు పిడుగురాళ్ల కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె కె స్వామి జానపాడు రోడ్డు లోని కారంపూడి బస్సు ఆగే వద్ద ప్రయాణికులకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవి సెలవులు కావడంతో ప్రయాణాలు చేస్తున్న వృద్ధులు, చిన్నారులకు వేసవి తాపం నుండి ఉపశమనం అందించటానికి పిడుగురాళ్ల పట్టణంలోని కారంపూడి బస్ స్టాప్ వద్ద ప్రయాణికులకు, వృద్ధులకు, చిన్నారులకు ప్రముఖ




లాయర్ కె కె స్వామి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు.

# రాష్ట్రంలో మహిళా హక్కులను కాపాడుతా



హెచ్చరించారు. విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే మహిళలపట్ల గౌరవం పెంచేలా అవగాహన సదస్సులు, కార్యక్రమాలు నిర్వహించాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. దీంతో ఖచ్చితంగా సమాజంలో మార్పు తీసుకురావచ్చున్న అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ మహిళలకు అన్యాయం జరిగినా తమ దృష్టికి తీసుకురావాలని, సమాచారం మాకు అందిన వెంటనే పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. ఫిర్యాదుల కోసం తమ శాఖ ఆధ్వర్యంలో ఒక వెబ్ సైట్ రూపొందించనున్నామన్నారు. ఈ వెబ్ సైట్ ద్వారా ఫిర్యాదులు చేయడంతో పాటు తమ ఫిర్యాదు ఏ దశలో ఉందో కూడా తెలుసుకునే ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ కు పూర్వ వైభవం తీసుకువస్తామని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వివిధ నాయకులకు తన కృతజ్ఞతలు తెలియజేశారు.

రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన రాయపాటి శైలజ ను రాష్ట్ర మహిళా కమిషన్ సెక్రెటరీ వి. వసంత బాల , సెక్షన్ ఆఫీసర్స్ శైలజ , సంధ్య , సూపరింటెండెంట్ భానుమూర్తి , లీగల్ కౌన్సిలర్ పూజిత యాదవ్ , సోషల్ కౌన్సిలర్ దేవి , మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, ప్రముఖ వ్యాపార, విద్యా వేత్త రాయపాటి గోపాలకృష్ణ, రమేష్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ రమేష్ బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు శివ నాగమల్లేశ్వరరావు, ఉద్యోగులు , బంధువులు, కుటుంబ సభ్యులు అభిమానులు తదితరులు అభినందించారు.

# హజ్ యాత్రికులకు ఎమ్మెల్యే నసీర్ సంఘీభావం

**గుంటూరు, మేజర్ న్యూస్**

హజ్ యాత్రకు వెళుతున్న ముస్లిం సోదరులందరికీ అల్లాహ్ దయతో మంచి జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే నసీర్ చెప్పారు. సోమవారం గుంటూరు నుంచి హజ్ యాత్రకు బయలుదేరిన ముస్లిం సోదరులను రైల్వే స్టేషన్లో ఎమ్మెల్యే కలసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారితో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ వచ్చే ఏడాదినాటికి విజయవాడలో హజ్ భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తద్వారా అక్కడ నుంచే ముస్లిం సోదరులను హజ్ యాత్రకు పంపించనున్నట్లు వెల్లడించారు.



# శ్రీ హనుమజ్జయంతి మహోత్సవాలు

## 108 సార్లు చాలీసా పారాయణ, శోభాయాత్ర



**తెనాలి, మేజర్ న్యూస్ :**

స్థానిక షరాఫ్ బజార్ లోని శ్రీ సువర్చలా సమేత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఈనెల 22 నుండి జూన్ ఒకటో తేదీ వరకు వార్షిక శ్రీ హనుమజ్జయంతి మహోత్సవాలు, 17వ లక్ష శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ ఉత్సవాలు జరుగుతాయని ఆలయ ఈవో అవుతు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఉత్సవాల బ్రోచరు ను ఈ.వో శ్రీనివాసరెడ్డి సోమవారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 రోజులు పాటు జరిగే ఉత్సవాల్లో ప్రతిరోజు విశేష పూజలు, హెూమాలు జరుగుతాయని తెలిపారు. 30వ తేదీన శ్రీ సీతారామ కళ్యాణం, 31వ తేదీన శ్రీ సువర్చలా హనుమత్ కల్యాణం జరుగుతాయని, జూన్ ఒకటో తేదీన పూర్ణాహుతి ఉత్సవాలు ముగుస్తాయని చెప్పారు. ఎంతో వైభవంగా జరిగే హనుమత్ జయంతి ఉత్సవాల్లో భక్తులు విశేషంగా పాల్గొని స్వామి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని పేర్కొన్నారు. అర్చ కులు మాట్లా డుతూ 22వ తేదీ నుండి జరిగే హనుమాన్ జయంతి ఉత్సవా లలో భాగంగా 21వ తేదీ ఉదయం పట్టణ పురవీధుల్లో స్వామి వారి శోభా యాత్ర జరుగు తుందని పేర్కొన్నారు. శోభాయాత్రలో పాల్గొన్న భక్తులందరికీ స్వామి వారి పతాకాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి సంకీర్తన బృందం నేతృత్వంలో ప్రతిరోజు జరిగే 108 సార్లు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణలో 108 సార్లు చాలీసా పారాయణ చేసిన భక్తులకు ఆలయ ప్రాంగణంలో స్వామివారి అన్న ప్రసాదాన్ని అందజేయడం జరుగుతుందని వివరించారు. పారాయణలో పాల్గొన దలచిన భక్తులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వంశ పారంపర్య అర్చకులు శ్రీనివాసమూర్తి, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా పిడుగురాళ్ల పట్టణంలోని సుందరయ్య కాలనీలో సిపిఎం పార్టీ పల్నాడు జిల్లా కార్య వర్గ సభ్యులు అనుముల లక్ష్మీశ్వర్ రెడ్డి పార్టీ జెండాని ఆవిష్కరించారు. సుందరయ్య చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు దీకొండ వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనుముల లక్ష్మీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సుందరయ్య తన చిన్నతనం నుండి కుల వివక్షతను, అంటరానితనాన్ని వ్యతిరేకించారని, తన ఇంటి నుండే ఉద్యమం చేపట్టారని ఆయన గుర్తు చేశారు. పిల్లలు, ఉంటే పేద ప్రజలకు పూర్తి స్థాయిలో సేవ చేయలేమని గ్రహించి ,కుటుంబ సహచరునితో ఒప్పించి తాను కుటుంబ నియంత్రణ చేసుకొని, చివరి వరకు పోరాడారని ,వారి ఊర్లో అధిక ధరలు కొనసాగుతున్న సమయంలో పట్టణానికి వెళ్లి సరుకులు తెచ్చి ,కొనుగోలు రేటుకి పేద ప్రజలకు పంచి పెట్టారని, మహిళలకు పురుడు పోసి ఎందరికో సేవలు అందించారని, కమ్యూనిస్టు గాంధీగా పేరు తెచ్చుకున్న సుందరయ్య ఆశయాలకు అనుగుణంగా జీవించాలని, సమస్యల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ తెలగపల్లి శ్రీనివాసరావు, సిపిఎం శాఖ కార్యదర్శి బత్తులు వెంకటేశ్వర్లు, కాలనీవాసులు షేక్ హుస్సేన్, కోటిరెడ్డి, శివమ్మ ,వెంకాయమ్మ, మరియమ్మ ,భూలక్ష్మి ,మస్తాన్ , నాసర్వలి, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిడుగురాళ్ల నుండి కడప మహానాడుకు సైకిల్ యాత్ర



పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :

ఈనెల 27, 28,29వ తేదీన కడపలో జరగనున్న మహానాడు సభకు పల్నాడు జిల్లా పిడుగురాళ్ల సైకిల్ యాత్ర పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామానికి చెందిన షేక్ బాజీ తెలుగుదేశం పార్టీ విధి విధానాలను ప్రచారం చేస్తూ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఉత్తేజ పరుస్తూ సైకిల్ యాత్ర , ప్రతి ఒక్క కార్యకర్త హాజరుకావాలని అటువంటి ఉద్దేశంతో ఈ సైకిల్ యాత్ర ప్రారంభించినట్లు తెలిపారు.

తెలుగుదేశం పార్టీ చిహ్నమైన సైకిల్ పై పార్టీ చిహ్నం ప్రచారం చేసుకుంటూ స్వర్గీయ నందమూరి తారక రామారావును గుర్తు చేసుకుంటూ గ్రామాలలో పర్యటిస్తూ కడప మహానాడుకు చేరుతానని తెలియజేశాడు.బాజీ సైకిల్ యాత్రను పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాండురంగ శ్రీను జండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు కనిగిరి శ్రీనివాసరావు,మంద డేవిడ్,పిల్లి చెన్నారావు,తురక వీరస్వామి, వడ్డవల్లి సర్వేశ్వరరావు, జనసేన నాయకుడు ఖాసిం , కామిశెట్టి రమేష్, వడ్డవల్లి సాంబశివరావు, వల్లెపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దళిత విద్యార్థి జేమ్స్ పై దాడి అమానుషం

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**

చచ్చేలా కొట్టి..మూత్రం తాగించి బీటెక్ చదువుతున్న దళిత విద్యార్థి పై దాడి చేయడం అమానుషం...కులం పేరుతో దూషించొద్దని అన్నందుకు హాకీ స్టిక్కు,రాడ్లతో అమానుషంగా దాడి చేశారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్ అన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దళితుడిగా పుట్టడమే ఒక బీటెక్ విద్యార్థికి శాపంగా పరిణమించిందని, సీనియర్ అన్న గౌరవం కూడా లేకుండా తరుచు కులం పేరుతో దూషిస్తూ జూనియర్ కు అది తగదని చెప్పటమే పాపమైపోయిందన్నారు. ఆ జూనియర్ రౌడీ షీటర్లతో కలిసి దళిత విద్యార్థి పై విచక్షణారహితంగా దాడి చేశారు.. కారులో కిడ్నాప్ చేసి దారుణంగా కొట్టారు..కత్తులతో తలపై కోశారు..అరవకుండ నోట్లో అండర్వేర్ కుక్కారన్నారన్నారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి సమీపంలోని ఓ కళాశాలలో జేమ్స్ అనే విద్యార్థి బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. కళాశాలలో తన జూనియర్ యశ్వంత్ నాయుడు తరచు కులం పేరు దూషిస్తూ జేమ్స్ ని తీవ్రంగా అవమానిస్తున్నాడు.. ఒక ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న తన బావను కలిసేందుకు జేమ్స్ వెళ్లాడని తెలుసుకున్న యశ్వంత్ నాయుడు ఈ దారుణానికి ఒడిగట్టాడని ఆరోపించారు. మరుసటి రోజు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా, తూ.తూ మంత్రంగా ఫిర్యాదులను తీసుకున్నారు.అధికార పార్టీ అండతో ఈ దుర్మార్గపు చర్యని పోలీసు వారు.. జేమ్స్ ని కొట్టి హింసించిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సేవాదళ్ నాయకులు సిద్ధల మోహన్ రావు, దళిత నాయకులు కొరబండి ఆంథోని. జిల్లెళ్ళ పాలరాజు, కోటపాటి సాంబశివరావు పాల్గొన్నారు.

### నిందితులను వెంటనే అరెస్టుచేయాలి...

పి. జేమ్స్ ను యశ్వంత్ నాయుడు అనే విద్యార్థి రౌడీ షీటర్లను కారులో వెంటబెట్టుకుని వచ్చి కులం పేరుతో తిట్టి కొట్టి మూత్రం తాగించటం హేయమైన చర్య..అని దళిత సేవా దళ్ రాష్ట్ర కన్వీనర్ తాళ్ళూరు అమరనాథ్ ఖండించారు. ఈ సంఘటన తిరుపతి జిల్లా చంద్రగిరి లో జరగటం చాలా దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పున్నయ్య కమిషన్ సూచించిన పద్ధతులను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి నెల 30వ తేదీన గ్రామాలలో.. కళాశాలలో.. సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం గతంలో ఈ పద్ధతిని అవలంబించారని, దానిని మళ్లీ కొనసాగించాలని ఆయన కోరారు.

# నరసరావుపేట వైస్ ఎంపీపీ పదవి టీడీపీ కైవసం

- నలుగురు సభ్యుల మద్దతుతో గెలిచిన కొత్తపాలెం ఎంపీటీసీ సువార్తమ్మ

- వైస్ ఎంపీపిగా టీడీపీ అభ్యర్థి సువార్తమ్మ గెలిచినట్లు ప్రకటించిన అధికారులు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :-**

బిపల్నాడు జిల్లా నరసరావుపేట వైస్ ఎంపీపీ పదవి టీడీపీ కైవసం చేసుకుంది నలుగురు సభ్యుల మద్దతుతో కొత్త పాలెం ఎంపీటీసీ సువార్తమ్మ గెలిచారు వైస్ ఎంపీపిగా టీడీపీ అభ్యర్థి సువార్తమ్మ గెలిచినట్లు అధికారులు ప్రకటించారు నరసరావుపేట శాసనసభ్యులు డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ఈ వైస్ ఎంపిపి ఎలక్షన్ రెండు సార్లు వాయిదా పడ్డాయి వైసీపీ దుర్బుద్ధితో ఎలక్షన్లు సజావుగా జరగకుండా మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి ఎంపిపిలను ఎలక్షన్లనలో పాల్గొన కుండా రెండు సార్లు అడ్డుకున్నారని మేము చాలా ఓర్పుతో సహనంతో మేము ప్రజాస్వామ్య పద్దతిలో ఈ రోజు వైస్ ఎంపిపి పదవిని టీడీపీ కైవసం చేసుకున్నామని ఎమ్మెల్యే డా" చదలవాడ తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి మహిళా అధికారప్రతినిధి మానుకొండ జాహ్నవి టి డి పి నాయకులు అడ్వకేట్స్ దేశి రెడ్డి చిన్నపరెడ్డి గుండాల సురేష్ ప్రముఖ టిడిపి నాయకులు ఉన్నారు.

# శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ఘనంగా చండీ హెూమం

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**

దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మ వారి ఆలయంలో సోమవారం ఘనంగా చండీ హెూమం జరిగింది. ఈనెల 17వ తేదీ నుండి 21వ వరకు శ్రీ మహంకాళి అమ్మవారి పున ప్రతిష్ట వార్షికోత్సవంలో భాగంగా సోమవారము మంచికలపూడి గ్రామంనకు. చెందిన యార్లగడ్డ రోహిణి కుమార్ సంధ్యారాణి దంపతులు చండీ హెూములో పాల్గొన్నారు.

కాగా శ్రీ మహంకాళి అమ్మవారిని సోమవారం ఆలయ పూజారులు. మహంకాళి అమ్మవారిని శ్రీ రాజ రాజేశ్వరి దేవిగా అలంకరించడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాణా అధికారి కె. సునీల్ కుమార్, ట్రస్ట్ దేవ భక్తుని రంగప్రసాద్, ఆలయ పూజారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.







## ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా తెదేపా కార్యకర్తల సంక్షేమ నిధి: చీఫ్ విప్ జీవీ





**వినుకొండ మేజర్ న్యూస్ :**
ఇద్దరి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున బీమా చెక్కు అందజేత దేశంలోనే మరే రాజకీయ పార్టీకి లేనివిధంగా తెలుగుదేశానికి మాత్రమే కార్యకర్తల సంక్షేమనిధి ఉందన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ప్రాణాలు పణంగా పెట్టి పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను కుటుంబంగా భావించే సంస్కృతి తెలుగుదేశం సొంతమన్నారు. పార్టీ అధిష్ఠానంతో పాటు నాయకులంతా కూడా వారికి అండగా ఉంటారన్నారు. ఇటీవల ప్రమాదంలో మరణించిన కార్యకర్తల కుటుంబాలకు సోమవారం రూ.5 లక్షల చొప్పున బీమా చెక్కులను చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అందజేశారు. వినుకొండ మండలం చీకటీగలపాలేనికి చెందిన అన్నెం బ్రహ్మారెడ్డి, బొల్లాపల్లి మండలం రేమిడిచర్లకు చెందిన ఖాసింసా ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో దుర్మరణం చెందారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాలకు జీవీ ఆంజనేయులు బీమా చెక్కులను అందించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కార్యకర్తలకు ఏం కష్టం వచ్చినా కుటుంబ పెద్దల్లా ఆదుకుంటున్నారి అన్నారు. వ్యక్తిగత శ్రద్ధతో పాటు వ్యవస్థాగతంగా కార్యకర్తలకు భరోసా ఉండాలనే బీమా సదుపాయం కూడా ఏర్పా చేశారన్న జీవీ ఏటా ఆ ప్రీమియం మొత్తం పార్టీనే చెల్లిస్తుందని చెప్పారు. కార్యకర్తల సంక్షేమనిధి సారథిగా లోకేశ్ బాధ్యతలు చేపట్టాక ఇలాంటి పలు విప్లవాత్మక నిర్ణయాల్ని తీసుకున్నారని తెలిపారు. కోటి మంది కార్యకర్తలకు ఒకేసారి బీమా కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం' అని పేర్కొన్నారు. ఏదైనా ప్రమాదంలో కార్యకర్త మరణిస్తే 15 రోజుల్లో ఆ సమాచారాన్ని తెలపాలని, 30 రోజుల్లో ధ్రువపత్రాలు తీసుకొని నామినీ స్వయంగా వినుకొండలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. పార్టీ సభ్యత్వం తీసుకొన్న కార్యకర్త ప్రమాదంలో మరణిస్తే కుటుంబానికి రూ.5 లక్షలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్, పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, మానుకొండ శివప్రసాద్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో మినీ మహానాడు పాల్గొన్న ఎమ్మెల్యే డా.చదలవాడ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** తెలుగువారి ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి ఉత్స వాల సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించు కుంటూ నరసరావుపేట నియోజకవర్గం పట్టణంలోని భువనచంద్ర టౌన్ హాల్ నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మినీ మహానాడు కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి నరసరావుపేట శాసన సభ్యులు డా.చదలవాడ అరవిందబాబు రాష్ట్ర గ్రంథా లయాల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ మాజీ మునిసిపల్ చైర్మన్ సుబ్బరాయ గుప్తా పాల్గొన్నారు అన్న ఎన్టీఆర్ స్వర్గీయ కోడెల శివప్రసాద్ రావు విగ్రహలకు పూల మాలల వేసి నివాళులర్పించారు. ఈ నెల 27,28,28 తేదీలలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడపలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమనికి నరసరావుపేట నియోజక వర్గం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని నరసరావుపేట శాసనసభ్యులు డా.చదలవాడ అరవింద బాబు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర జిల్లా, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు పాల్గొన్నారు.



### పేద ముస్లిం యువతీ వివాహానికి
## బీరువా బహూకరణ...



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**
పట్టణానికి చెందిన పేద ముస్లిం యువతి వివాహానికి పట్టణ టి.ఎన్.టి.యు.సి అధ్యక్షుడు యరగాని వెంకట్ (లడ్డు) ఆధ్వర్యంలో గురజాల నియోజవర్గ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తమ వంతు సహాయంగా ఐరన్ సేఫ్ బీరువాను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్లస్టర్ ఇంచార్జ్ వడ్డవల్లి సాంబశివరావు, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల ఖాసీం షైదా, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ ల చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నల్ల బోతుల గాలయ్య, ఉపాధ్యక్షులు జనతా గ్యారేజ్ సైదా,లాయర్ ఈశా, నాయబ్ రసూల్, పల్నాడు ఆటో మెకానిక్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సతీష్, మల్ల వెంకట్రావు, ఆటో సైదా తదితరులు పాల్గొన్నారు.

## ఏక దైవారాధనలో ప్రవక్త ఇబ్రహీం మానవాళికి ఆదర్శం

### - జనాబ్ అబ్దుల్ మాబూద్ జామిఈ



**మంగళగిరి, మేజర్ న్యూస్:**
ఏక దైవారాధన (ఏకేశ్వరోపాసన)లో ప్రవక్త ఇబ్రహీం మానవాళికి ఆదర్శమని జనాబ్ అబ్దుల్ మాబూద్ జామిఈ అన్నారు. మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం బసవతారకనగర్ మస్జీద్ -ఎ-మొహమ్మద్ లో ఆదివారం ఇస్లాం ధార్మిక సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అబ్దుల్ మాబూద్ జామిఈ మాట్లాడుతూ... ప్రపంచంలో అజ్ఞానపు చీకట్లు కొట్టుమిట్టాడే సమయంలో సత్యాన్వేషణ చేసిన ప్రవక్త ఇబ్రహీం అని, అందుకే ఆయన పేరు ఖురాన్ లో ఎన్నోసార్లు ప్రస్తావించబడిందని గుర్తు చేశారు. ప్రవక్త ఇబ్రహీం ఏక దైవారాధనతో తన జీవితాన్నే దైవ సేవకు అంకితం చేశారన్నారు. దేవుళ్లందరూ ఒక్కటే కాదని, దైవం ఒక్కడేనన్నారు. మానవులు రేయింబవళ్లు సంపాదించడానికే రాలేదని, తిన్నామా...పడుకున్నా మా....తెల్లారిందా... అంటే జంతువులకు మనుషులకు వ్యత్యాసం ఉండదన్నారు. మానవులు తమ జీవితం తమ ఇష్టమని అనుకుంటున్నారని, ఇష్టానుసారంగా మనం జన్మించలేదనే విషయాన్ని గుర్తెరగాలన్నారు. మానవ జీవితం ఎంతో సున్నితమైందని, ఎప్పుడు ఎక్కడ మరణిస్తామో కూడా తెలియదన్నారు. మానవాళి సృష్టికర్త దగ్గరకు వెళ్లేటప్పుడు విశ్వాసం, తౌహీద్ తో సమాధానం తీసుకువెళ్లాల్సి ఉంటుందన్నారు. ప్రవక్త యాకూబ్ చనిపోయే సమయంలో తన సంతానానికి సైతం సృష్టికర్త ఒక్కడినే ఆరాధించాలని హితబోధ చేశారని గుర్తు చేశారు. నేటి ప్రపంచంలో ప్రజలు సృష్టికర్తను మర్చిపోయి ధర్మాన్ని విడిచిపెట్టి విచ్చలవిడిగా జీవితాన్ని గడుపుతూ దైవ ప్రవక్తల సందేశాలను విస్మరిస్తుండటం బాధాకమన్నారు. సృష్టిని కాదని, సృష్టికర్త ను మాత్రమే ఆరాధించి ఇహ,పరలోకాల్లో సాఫల్యం పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనాబ్ మొయిద్ ఉమ్రీ, జనాబ్ జాబిర్ దాయీ, జనాబ్ అబ్దుల్ జబ్బార్ , మస్జీద్ ఇమామ్ అబ్దుల్ కరీమ్ సలఫీ తదితరులు పాల్గొన్నారు.

## అహల్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు

### - స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ శనక్కాయల రాజకుమారి



**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ :**
బడుగు బలహీన వర్గాల ఆరోగ్య పరిరక్షణే తమ ధ్యేయమని ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ శనక్కాయల రాజకుమారి అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం స్వర్ణ భారతి నగర్ లో అహల్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్త్రీ, సంబంధిత సమస్యలు, అలాగే ఇతర సమస్యలతో బాధపడుతున్న సుమారు 250 మంది స్త్రీ పురుషులు ఈ శిబిరాన్ని ఉపయోగించుకున్నారు. అనంతరం ఉచిత వైద్య శిబిరంలోని పేద ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శనక్కాయల రాజకుమారి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు వేసవికాలం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తల్లి, బిడ్డ క్షేమంగా గురించి సులువు ప్రసవం అయ్యే మార్గాలు, గురించి వ్యాయామం, తీసుకోవాల్సిన ఆహార జాగ్రత్తలు తల్లి తీసుకోవాల్సిన వ్యాక్సినేషన్ గురించి అవగాహన కల్పించారు. వైద్య పరంగా పేద ప్రజలకు ప్రభుత్వాలు చేస్తున్న సేవలలో భాగంగా తమ వంతు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, డాక్టర్ హేమ, 56 వ డివిజన్ కార్పొరేటర్ పద్మజ, అహల్య హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి జీవితం ఆదర్శనీయం



**తెనాలి, మేజర్ న్యూస్ :**
దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య జీవితం అందరికీ స్ఫూర్తి దాయకమని సిపిఎం సీనియర్ నాయకులు ములకా శివ సాంబిరెడ్డి తెలిపారు. సోమవారం రూరల్ గ్రామం గుడివాడలో ఉపాధి కార్మికులతో కలసి సుందరయ్యకు నివాళులర్పించారు. సాంబిరెడి మాట్లాడుతూ కూలి దోపిడీకి వ్యతిరేకంగా దేశంలోనే మొట్టమొదటగా ఆంధ్రప్రదేశ్లో వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించారని తెలిపారు రైతులకు గిట్టుబాటు ధర కావాలని కోరుతూ 19 36లో అఖిలభారత కిసాన్ సభ కు ఆయన జాతీయ సహాయ కార్యదర్శిగా పనిచేశారని పేర్కొన్నారు. పిల్లలు పుడితే స్వార్థం పెరుగుతుందేమో ఆలోచనతో సంతానం లేకుండా ఆపరేషన్ చేసుకొని దేశంలో ఉన్న బిడ్డలు తమ బిడ్డలు గాని నేను భావించారని పేర్కొన్నారు. పార్లమెంటుకు శాసనసభకు సైకిల్ మీద వెళ్లి ఆదర్శమూర్తి ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమని ఆయన సుందరయ్యకు నివాళులర్పించారు.

## విద్య ద్వారా అభివృద్ధి - దుర్గిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి గొట్టిపాటి

దుర్గి, మేజర్ న్యూస్: పల్నాడు జిల్లా మండల కేంద్రమైన దుర్గిలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటనలో భాగంగా, కూటమి ప్రభుత్వం విద్యకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, నేటి విద్యార్థులే రేపటి పౌరులు కాబట్టి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రం దుర్గిలో రూ. 3.24 కోట్ల విలువైన రెండు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ నిధులు రాష్ట్ర సమగ్ర శిక్షా పాఠశాల విద్యా శాఖ ద్వారా మంజూరయ్యాయి ఇందులో భాగంగా ఏపీ మోడల్ స్కూల్ బాలికల వసతిగృహం కోసం రూ. 1,72,86,000/- మరియు కస్తూరిబా గాంధీ గిరిజన బాలికల జూనియర్ కళాశాల అదనపు సదుపాయాల కోసం రూ. 1,51,50,000/-ఈ నిధులను విద్యార్థినుల విద్యా ప్రగతికి, భద్రతకు, మరియు వసతుల మెరుగుదలకు దోహదపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ పల్నాడు అభివృద్ధికి నిరంతర కృషి చేస్తానని హామీ.రైతుల చిరకాల కోరిక వరికపూడి శెల్ల ప్రాజెక్టు త్వరలోనే పూర్తవుతుందని హామీ



ఇచ్చారు. మరియు కార్యక్రమంలో భాగంగాఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మాచర్ల నియోజకవర్గానికి జరిగిన అన్యాయం తొలగిపోయిందని చెప్పారు. ఇప్పుడు నియోజకవర్గ అభివృద్ధి బాటలో సాగుతోందన్నారు.కూటమి ప్రభుత్వం కార్యకర్తలకు, నాయకులకు న్యాయం చేస్తుందని తెలిపారు. నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, గ్రామస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా మినీ మహానాడు సంబరాలు

- మే 27,28 తేదీలలో కడపలో జరిగే మహానాడు జయప్రదానికి పిలుపు
- ఎన్టీఆర్, కోడెల విగ్రహాలకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, నేతలు నివాళులు





నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్: తెలుగువారి ఆరాధ్య దైవం దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని ఆయన సేవలను స్మరించుకుందాం అని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పిలుపునిచ్చారు. సోమవారం నరసరావుపేట పట్టణంలోని భువనచంద్ర టౌన్ హాల్ నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మినీ మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అతిథులుగా ఎమ్మెల్యే అరవింద బాబు, రాష్ట్ర గ్రంథాలయాల ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ సుబ్బారాయ గుప్తా పాల్గొన్నారు. ముందుగా అన్న ఎన్టీఆర్, స్వర్గీయ కోడెల శివప్రసాద్ రావు విగ్రహాలకు పూల మాలల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ నెల 27,28,28 తేదీలలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా కడపలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమానికి నరసరావుపేట నియోజకవర్గం నుండి తెలుగు తమ్ముళ్లు, ఆడపడుచులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## నాటు సారాయి రహిత గ్రామాలుగా ప్రకటించుటకు గ్రామకమిటీల సిఫారసులు

ఈపూర్ మేజర్ న్యూస్: ఈపూర్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు స్టేషన్ పరిధిలో బొల్లాపల్లి మండలంలో నాటు సారాయి ప్రభావిత గ్రామాలైన బోడిపాలెం తండా, మరియు గండిగనుమల లలో నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు అయిన గ్రామకమిటీలు ఈ రోజు సమావేశం అయ్యి సదరు రెండు గ్రామాలను "నాటుసారాయి రహిత" గ్రామాలుగా ప్రకటించుటకు తీసుకొన్న నిర్ణయం మీద, తదుపరి చర్యలు మీద చర్చించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాల్లో బోడిపాలెంతండా ఆడాప్షన్ ఆఫీసర్ ఏ.యాకోబు, బోడిపాలెం తండా గ్రామ కమిటీ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.అలాగే గండిగనుమలలో గండిగనుమల ఆడాప్షన్ ఆఫీసర్ ఎస్.కె.హిమాంహుస్సేన్, గండిగనుమల గ్రామ కమిటీ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈపూరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా పై రెండు గ్రామాలను గ్రామకమిటీలు నిరంతరం పర్యవేక్షణ చేయడం, ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం, అవగాహనా కార్యక్రమాలు జరపడం, పాత కేసులలో వున్న వారిని గుర్తించి తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేయడం మొదలగు కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగింది.ప్రస్తుతం పైన పేర్కొన్న గ్రామాల్లో నాటు సారాయి తయారీ కానీ, నాటు సారాయి రవాణా కానీ అమ్మకం కానీ లేవని



నిర్ధారించుకొని సదరు గ్రామాలను "నాటు సారాయి రహిత" గ్రామాలుగా ప్రకటించుటకు సిఫారసులను గ్రామకమిటీలు ఇవ్వడం జరిగింది. ఎవరైనా పైన పేర్కొన్న గ్రామాలలో నాటు సారాయి సంబంధం వున్న నేరములు గురించి ఎలాంటి సమాచారం వున్నా ఆడాప్షన్ ఆఫీసర్స్ కానీ, ఈపూరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు స్టేషన్ లో కానీ సంప్రదించి వివరాలు తెలుపవలసినదిగా ఈ పత్రికా ప్రకటన ద్వారా కోరడమైనది.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడును అని తెలుపడమైంది.

## అణగారిన వర్గాల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయం..

- దశాబ్దన్నర నిరీక్షణకు తెర..!
- వెల్దుర్తి చెంచులకు అగ్ర తాంబూలం..!
- ఎమ్మెల్యే జూలకంటి



వెల్దుర్తి, మేజర్ న్యూస్ : బడుగు బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాచర్ల ఎమ్మెల్యే జూల కంటి బ్రహ్మానంద రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో స్థానిక చెంచు కాలనీలోని లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే జూలకంటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దన్నర నిరీక్షణకు తెర పడిందని చెప్పారు. 2018 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో స్థానిక చెంచుల దీనస్థితిని గమనించి.., ఇల్లు లేని నిరుపేదలను లబ్ధిదారులుగా గుర్తించి, నివేశ స్థలాలను మంజూరు చేస్తూ.. పట్టాలను తయారు చేసిందని, ఎన్నికల కోడ్ రావడంతో పంపిణీ ప్రక్రియ ఆగిందని ఆయన వివరించారు. ఐదేళ్లుగా తహశీల్దార్ కార్యాలయంలో ఇళ్ల పట్టాలను పెట్టి.., అవి అందజేయకుండా నానా ఇబ్బందులకు గురి చేశారని ఆయన వాపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెవెన్యూ పరంగా ఉన్న చిక్కులను అధికారులతో మాట్లాడి, స్థలాన్ని డివిజన్ చేసి.., నిర్దిష్టమైన కొలతలతో ఒక్కొక్క లబ్ధిదారుడికు మూడు సెంట్లు చొప్పున నివేశ స్థలాల కేటాయించి అందజేయడం జరిగిందన్నారు. ఒకే రోజు ఒక్క సంతకంతో 80 మందికి ఇళ్ల పట్టాలను అందజేయడం తో లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసి, ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తహశీల్దార్ బాషా, ఆర్ఐ మస్తాన్ వలి, వీఆర్వో శ్రీనివాసరావు, విలేజ్ సర్వేయర్ అయ్యప్ప, టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి.టెక్ విద్యార్థిపై దాష్టికం

- నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డి.బి.ఎఫ్ డిమాండ్



దుర్గి మేజర్ న్యూస్: తిరుపతి జిల్లా, చంద్రగిరి సమీపంలోని ఇంజినీరింగ్ కళాశాలలో బి.టెక్ మూడవ సంవత్సరం చదువుతున్న దళిత విద్యార్థి జేమ్స్ పై అదే కళాశాలలో చదువుతున్న జూనియర్లు అయిన యశ్వంత్ నాయుడు మరియు మరో ఇద్దరు కలిసి అత్యంత దారుణంగా దాడికి పాల్పడిన సంఘటన వెలుగులోకి వచ్చింది. వ్యక్తులందరూ కలిసి జేమ్స్‌ను కిడ్నాప్ చేసి, నోట్లో ఉచ్చ పోసి, కులపేరు చెప్పి దూషించినట్టు సమాచారం. ఈ దాడిలో జేమ్స్ తీవ్రంగా మానసికంగా దెబ్బతిన్నాడని తెలుస్తోంది. ఈ ఘటనపై దళిత బహుజన ఫ్రంట్ (డి.బి.ఎఫ్) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వద్దే మధుసూదన రావు తీవ్రంగా స్పందించారు.ఇది పూర్తిగా దుర్మార్గమైన, శోచనీయమైన చర్య అని,నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత విద్యార్థికి మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అతని కుటుంబానికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని మరియు పోలీసు శాఖను కోరారు ఈ సందర్భంగా వద్దే మధుసూదన రావు విద్యా సంస్థలలో ఇలాంటి కులదూషణలు, దాడులు జరగడం చాలా దురదృష్టకరమని, వాటిని సమాజం మొత్తం ఖండించాలని పిలుపునిచ్చారు.

## క్రీస్తు లూథరన్ దేవాలయంలో సిబిసి - రెవరెండ్ ప్రభాకర్ రావు

మాచవరం, మేజర్ న్యూస్ క్రీస్తులూథరన్ దేవాలయం మాచవరం సంఘంలో సిబిసి జరిగింది. సండే స్కూల్ పిల్లలు మరియు యూత్ వారు పాల్గొని దేవుని వాక్యాలు, పాటలు, బైబిల్ స్టడీ,స్టోరీస్ యాక్షన్ సాంగ్స్, నేర్చుకోవడం జరిగింది. మూడు రోజులు జరిగిన సీబీసీ లో ఆటపాటల్లో విజేతలకు గిఫ్ట్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవరెండ్.వై ప్రభాకర్ రావు మాట్లాడుతూ బాలురు నడవవలసిన త్రోవన వారికి నేర్పించుము వాడు పెద్దవాడు అయినప్పుడు దాని నుండి తొలగిపోడు. ఆ వాక్యం ద్వారా వేసవి సెలవుల్లో పిల్లలు దేవుని మార్గంలోనికి రావటానికి అవకాశం వారికి లభించింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టరమ్మ సోనీ, పిసిసి సంఘ పెద్దలు స్త్రీల సమాజం పాల్గొన్నారు.



# ప్రజలే దేవుళ్లుగా పనిచేస్తున్న ఏకైక రాజకీయపార్టీ తెలుగుదేశం: తెదేపా నేతలు

**వినుకొండ మేజర్ న్యూస్:**

దేశంలోనే ప్రజలే దేవుళ్లుగా పనిచేస్తున్న ఏకైక రాజకీయపార్టీ తెలుగుదేశం మాత్రమే అంటూ ముక్తకంఠంతో నినదించారు పల్నాడు జిల్లా ముఖ్యనాయకులంతా. పేదవాడికి పట్టెడన్నం, ఆత్మ గౌరవం, ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ఎన్టీఆర్ ఏ ఆశయాలతో పార్టీని ప్రారంభించారో, వాటినే ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు తీసుకుని వెళ్తున్నారని తెలిపారు. ఈ నెల 27నుంచి కడప వేదికగా జరగబోతున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకి సన్నాహకంగా సోమవారం వినుకొండలో నియోజకవర్గ స్థాయి మహానాడును నిర్వహించారు. గడిచిన ఏడాది సాగించిన పోరాటాలు, సాధించిన విజయాలు గుర్తుచేసుకుంటునే రానున్న ఏడాదికి సన్నద్ధం కావడానికి ఈ సందర్భాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వినుకొండలో ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి మహానాడు నిర్వహించారు. తిమ్మాయపాలెం రోడ్డులోని వై కన్వెన్షన్ హాలులో నియోజకవర్గ స్థాయి మహానాడు సోమవారం ఘనంగా జరిగింది. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం తెదేపా వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో అంతా కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. 27 నుంచి 29వ తేదీ వరకు కడపలో జరగనున్న రాష్ట్ర మహానాడును విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఐదేళ్ల పాటు రాక్షస పాలనకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడిన మన నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని.. కాస్త ఓపిక పట్టాలని పేర్కొన్నారు. తెదేపా పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పుట్టిందని, ప్రజల సంక్షేమం ఓ వైపు.. రాష్ట్ర అభివృద్ధి మరోవైపుతో తనదైన ముద్ర వేసుకుంటుందని అభిప్రాయపడ్డారు నేతలు. రాష్ట్రంలో పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తున్నారని అలాగే




నియోజకవర్గంలోనూ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, సైనికుల్లా పనిచేయాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. పలు తీర్మానాలపై చర్చించి నియోజకవర్గ, మండలస్థాయి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఎన్టీఆర్ కు భారతరత్న, వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణం, అగ్రికల్చర్, వెటర్నరీ కళాశాలల ఏర్పాటు, లెదర్ పార్కు, బొల్లాపల్లిలో ఇండస్ట్రియల్ పార్కు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులందరికీ బోర్లు, ఎస్టీ గిరిజన ఆశ్రమ పాఠశాల మంజూరు, పి.ఎం.జి.ఎస్.వై. పథకం కింద మైనర్ ఇరిగేషన్ చెరువులను ఆర్ఆర్ఆర్ పథకం కింద అభివృద్ధి చేయాలని తీర్మానించారు. ఈ సందర్భంగా మొదట మాట్లాడిన తెలుగుదేశం పార్టీ లోక్‌సభా పక్ష నాయకుడు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఎన్టీఆర్ హయాం నుంచి తెలుగుదేశం పార్టీ అంటే అభివృ ద్ధి, సంక్షేమానికి పర్యాయపదంగా నిలిచిందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా అదే స్ఫూర్తిని ముందుకు తీసుకుని వెళ్లాలని సూచించారు. భవిష్యత్‌లోనూ ఆ పేరు నిలబెట్టాలన్నా రు. వ్యక్తిగతంగా మనకేం కావాలి అన్నదానికంటే మన ఊరికి, ప్రాంతానికి అవసరమైన వాటిపై దృష్టి పెట్టాలని సూచించారు. కేంద్రపథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఉన్న రాయితీలను ఉపయోగించు కోవాలన్నారు. అనంతరం చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ సమాజంలో వెనకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పెట్టిన పార్టీ తెలుగుదేశంలో ఉన్నందుకు ప్రతిఒక్కరు ఎంతో గర్వపడాలన్నారు. మహిళలకు ఆస్తిహక్కు, రూ.2కే కిలోబియ్యం వంటి కార్యక్రమాల ద్వారా ఎన్టీఆర్ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్నమాటకు నిజమైన అర్థం చెప్పారన్నారు. తెలుగునాట బీసీలకు రిజర్వేషన్లు కల్పించి వారి రాజకీయ చైతన్యం, నాయకత్వానికి బాటలు వేసింది ఎన్టీఆర్, చంద్రబాబే అన్నారు. ఎన్టీఆర్ ఏ ఆశయాలైతే సాధించాలని అనుకున్నాదే అదే దిశగా పార్టీని చంద్రబాబు నడిపిస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం ఈ దఫా ప్రభుత్వంలో బీసీల రక్షణకు ప్రత్యేకచట్టం చేసిన చంద్రబాబు పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. రాష్ట్రంలో పేదల పింఛన్ రూ.4వేలు చేసిన ఘనత తెలుగుదేశం, చంద్రబాబుకే చెందుతుందన్నారు. ఇలాంటి తరుణంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగానే జరగబోతున్న కడప మహానాడుకు పెద్దఎత్తున స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం మాట్లాడిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ తెలుగునాట రాజకీయ చైతన్యం, అన్నివర్గాలకు అధికారం తెలుగుదేశం పార్టీ ద్వారానే సాకారమైందన్నారు. అలాంటి చైతన్యవంతమైన పార్టీలో ఉన్నవారంతా అదే విలువలతో పనిచేస్తున్నారన్నారు. లక్ష్యాలు పెట్టుకోవాలి. వాటి చేరుకునే ప్రణాళికలు ఉండాలి. మహానాడు ద్వారా అందుకు అవకాశం చిక్కుతుంది. మహానాడు ద్వారా తీసుకునే నిర్ణయాలు పార్టీ, రాష్ట్ర అబివృద్ధికి ఉపయోగ పడతాయన్నారు. కష్టపడినవారికి ఎప్పు డూ పార్టీలో మంచి స్థానం లభిస్తుందన్నారు. ఏ స్థాయికి చేరినా ఎప్పుడూ పార్టీకి విధేయులై ఉండాలన్నారు. సామాజిక న్యాయానికి ఎప్పుడూ పార్టీ అధిష్ఠానం పెద్దపీట వేస్తుందన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నో కష్టాలు దాటుకుని వచ్చిందని, ఎప్పుడూ ప్రజల్లో ఉండాలనేదే సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు. జగన్ రెడ్డి తెదేపానే లేకుండా చేయాలని చూశారని, ఈరోజు వైకాపా ఉంటుందో లేదో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వైసీపీ నేతలు హామీల అమలుపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా వైసీపీ నేతలు చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మానుకొండ శివప్రసాద్, గంగాధర్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ కంచి శ్రీనివాసరావు

పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :-

ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 72 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు. పిడుగురాళ్ల మండలం పాత గణేశుని పాడు గ్రామం కు చెందిన వెన్ను కీర్తన అను ఆమెకు అచ్చంపేట గ్రామానికి చెందిన వేపూరి వెంకటేశ్వర్లు తో రెండు సంవత్సరాల క్రితం వివాహమైనట్లు, వివాహమైనప్పటి నుండి ఫిర్యాదు భర్త మరియు అత్త వరకట్నం తీసుకురావలసిందిగా పలుమార్లు వేధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు, ఫిర్యాదు భర్త చీటికిమాటికి కొడుతూ ఉండటంతో ప్రస్తుతం ఫిర్యాది తన తల్లి ఇంటి వద్ద ఉంటున్నట్లు, ఫిర్యాదిని శారీరకంగా మానసికంగా హింసిస్తూ కట్నం తీసుకురమ్మని వేధిస్తున్నందుకు గాను తనకు న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాది అర్జీ ఇవ్వడం జరిగింది.

సత్తెనపల్లి మండలం కందులూరి పాలెం గ్రామానికి చెందిన కొమెర అఖిల అను ఆమెకు మూడు సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన అనిల్ తో వివాహం అయినట్లు, వీరికి ఇద్దరు సంతానం కలిగిన తర్వాత ఫిర్యాదు భర్త అయిన అనిల్ చెడు అలవాట్లకు బానిస అయి అకారణంగా ఫిర్యాదు ని కొడుతూ సంవత్సరం క్రితం ఇంటి నుండి వెళ్ళగొట్టినట్లు, అప్పటి నుండి తన తల్లి గారి ఇంటి వద్ద ఉండగా అక్కడకు కూడా వచ్చి గొడవ చేస్తూ ఫిర్యాదుని మరియు ఆమె తల్లి సావిత్రిని చంపుతానని బెదిరిస్తూ త్రాగి గొడవ పడుతున్నట్లు, గ్రామ పెద్దలు చెప్పననూ వినకుండా ఫిర్యాది భర్త మరియు అత్తమామలు మానసికంగా శారీరకంగా వేధిస్తునందుకు గాను తగిన న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. అమరావతి మండలం లేమల్లె గ్రామానికి చెందిన కోవూరు సునీల్ కుమార్ మరియు అతని సోదరి సంధ్యారాణి కి సంబంధించిన ఉమ్మడి భూమిని (ఒక ఎకరం 20 సెంట్లు) హైదరాబాదుకు చెందిన ఉమామహేశ్వర రావుకు ఏడు సంవత్సరముల క్రితం తనఖా పెట్టి 25,00,000/- లు అప్పు తీసుకొనినట్లు,నెలకు 1.50 చొప్పున వడ్డీ మాట్లాడుకుని ఫిర్యాదికి అవకాశం ఉన్నప్పుడు అసలు మరియు వడ్డీ లాగా 9 లక్షల రూపాయల వరకు చెల్లించినట్లు, కొన్ని సంవత్సరాల పాటు ఫిర్యాది




కి వెసులుబాటు కాక డబ్బులు చెల్లించలేదని, అయితే గత సంవత్సర కాలం నుండి ఫిర్యాది డబ్బులు కట్టి తన భూమిని తనఖా నుంచి విడిపించుకోవాలని ఉమామహేశ్వరరావు కు తెలియపరచినను తప్పుకొని తిరుగుతూ పొలం చూడటానికి వెళ్తే ఉమామహేశ్వర రావుకు సంబంధించిన కౌలుదారులతో ఇబ్బందులు పెడుతున్నందుకు గాను తగిన న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. నరసరావుపేట పెద్ద చెరువుకు చెందిన కొల్లి రామారావు కొనికి గురు ప్రసాద్ కు నేటి పాటలు కట్టినట్లు, చీటీ ఆపివేసి సుమారు 8 నెలలు అవుతుండగా డబ్బులు ఇవ్వమని అడుగగా తిడుతూ, అవసరమైతే దాడి చేసి కాళ్లు చేతులు ఇరవై కొట్టిస్తానని బెదిరిస్తున్నాడని చట్టపరమైన చర్యలు తీసుకొని డబ్బులు ఇప్పించాల్సిందిగా ఈ రోజు ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామానికి చెందిన షేక్ కరిముల్లా యొక్క రెండవ కుమారుడు ఆయన షేక్ ఖాజా మొహిద్దిన్ డిగ్రీ చదువుతున్నట్లు, గుత్తికొండ గ్రామం నుంచి ఐటిఐ కాలేజీ కి విద్యార్థులు చదువుకోడానికి వెళ్లి వస్తున్న క్రమంలో నరసరావుపేట రావిపాడు లోని ఐటిఐ కాలేజీ నందు ఉద్యోగం చేస్తున్న పుల్లగూర వేణు అను అతను పరిచయమై ఉద్యోగం ఇప్పిస్తా నని రెండు లక్షల రూపాయలు తీసుకొని ఎటువంటి ఉద్యోగం ఇప్పించకుండా ఎన్నిసార్లు డబ్బులు అడిగినను ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నందుకు గాను న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడమైనది. నరసరావుపేట మండలం ములకలూరు గ్రామానికి చెందిన షేక్. యలవర్తిపాటి బాజీ అను అతను సత్తెనపల్లి టౌన్ లో పాత బండ్లు కొనుగోలు అమ్మకాలు చేస్తూ వ్యాపారం చేస్తున్నట్లు, వారి పెద్ద కుమారుడు అయిన సైదా బీఎస్సీ కంప్యూటర్స్ పూర్తి చేసి ఇంటి వద్ద ఖాళీగా ఉన్న సమయంలో వారి షాపుకి ఎదురుగా చికెన్ షాప్ నిర్వహిస్తున్న జ్యోతి అను ఆమె ద్వారా కర్నూలుకు చెందిన తిరుమలేసు రెడ్డి తో పరిచయం ఏర్పడినట్లు, ఈ పరిచయం మీద జ్యోతి ఫిర్యాదుతో తిరుమలేసు రెడ్డి తనకు ఎప్పటినుండో పరిచయం ఉన్నాడని, తనకు తెలిసిన అనేక మందికి ఉద్యోగాలు ఇప్పించాడని, కావున ఫిర్యాది కొడుకుకు ఉద్యోగం ఇప్పిస్తాడని నమ్మబలికి ఫిర్యాదు వద్దకు తీసుకురాగా తిరుమలేసు రెడ్డి డిలైట్ కన్సల్టింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైటెక్ సిటీ, హైదరాబాద్ నందు ఉద్యోగం ఇప్పిస్తానని మరియు ఫిర్యాదికి కూడా మోడీ లోన్ ఇప్పిస్తానని నమ్మబలికి దానికి గాను ఎనిమిది లక్షల రూపాయలు ఖర్చవుతుంది అని చెప్పినాడు.

అంతట ఫిర్యాదు అంత నేను ఇవ్వలేను అని చెప్పగా జ్యోతి మరియు తిరుమలేసు రెడ్డి పలు దఫాలుగా ములకలూరు లోని ఫిర్యాది ఇంటికి వచ్చి 8 లక్షల రూపాయలు తీసుకున్నట్లు, ఆ తదుపరి ఫిర్యాదు కుమారుడికి ఉద్యోగం అని చెప్పి ఆఫర్ లెటర్ మరియు జాయినింగ్ లెటర్ సెల్ ఫోన్ కు పంపించగా ఫిర్యాదు కొడుకు అయిన సైదా కాల్ లెటర్ ను తీసుకొని కంపెనీ వద్దకు వెళ్ళగా ఆ కాగితాలను పరిశీలి ంచిన కంపెనీ వారు ఫేక్ అని, ఆ కాగితాలకు వారికి ఎటువంటి సంబంధం లేదని చెప్పగా జ్యోతి మరియు తిరుమలేసు రెడ్డి ఇరువురు మోసం చేశారని, డబ్బులు తిరిగి ఇవ్వవలసిందిగా అడుగగా కాలయాపన చేస్తూ వచ్చినారు. అంతట ములకలూరు సెంటర్లో ఫిర్యాది నిలబడి ఉండగా జ్యోతి మరియు తిరుమలేసు రెడ్డి ఇద్దరు బండిపై వెళ్తున్నప్పుడు ఫిర్యాది ఆపి డబ్బులు అడగగా జ్యోతి మరియు తిరుమలేసు రెడ్డి ఫిర్యాదిని తిడుతూ, కొట్టినందుకు గాను తగిన న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహాయ సహకారాలు అందించారు....

# మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం

- ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నాం
- గుంటూరు తూర్పు రూ.2.67 కోట్లతో సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**
గుంటూరు నగరంలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సోమవారం రూ. 2.67 కోట్లతో సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. హిమని సెంటర్ నుంచి బండ్ల బజార్ వరకు రూ. 58. 50 లక్షలు, హుడా రోడ్డులో సైడ్ డ్రెయిన్ రూ. 97 లక్షలు, కొబ్బరికాయలు సాంబయ్య కాలనీ 1 లైన్ నుంచి 6 లైన్ వరకు పైప్ లైన్స్ రూ. 34 లక్షలు, రాఫ్ నగర్ క్రాస్ రోడ్ లో పైపు లైను, సీసీ డ్రెయిన్, సీసీ రోడ్లు రూ. 18.47 లక్షలు, దుర్గా నగర్ 5వ లైన్ నుంచి జానీ స్వరాజ్ నగర్ మీదగా పొన్నూరు రోడ్డు వెయిట్ మిక్స్ రోడ్డు వరకు రూ. 60 లక్షలతో ఈ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. వర్షాకాలం రానున్న నేపథ్యంలో మురుగునీరు సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. చిన్నపాటి వర్షానికి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలోకి కూడా మురుగు నీరు చేరతాయని, ఇకపై ఇలాంటివి కనిపించకుండా చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని వెల్లడించారు. బండ్ల బజార్ ప్రాంతాలలో వ్యాపార వర్గాలు ఎక్కువగా ఉంటారని, ఈ క్రమంలో మురుగునీరు నిల్వ లేకుండా చేయడమే లక్ష్యమని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గుంటూరు నగరాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర, డిప్యూటీ మేయర్ సజీల, డివిజన్ అధ్యక్షులు సలీం, బ్రహ్మ స్వామి శ్రీనివాసరావు కార్పొరేటర్ శంకూరి శ్రీనివాస్, చల్లా ఆంజనేయప్రసాద్, గాలి సతీష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ ఆఫీస్, బర్రి, జానీ, విజయ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

### మూడు వంతెనల పరిశీలన

వర్షం కారణంగా 3ల వద్ద నీరు నిల్వ ఉండడంతో ఎమ్మెల్యే నసీర్ ఆ ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. మురుగునీరు నిల్వకు గల కారణాలపై ఆరా తీశారు. రాబోయే రోజుల్లో ఈ సమస్య మళ్లీ రాకుండా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు.

# ఆధునిక బోధన పద్ధతులపై లోతైన అవగాహన అవసరం

- యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీలోని ఫిలాసఫీ ప్రొఫెసర్ బాలగణపతి దేవరకొండ
- విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ప్రారంభమైన కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :**
అధ్యాపకులకు పరిశోధన, డేటా విశ్లేషణ, అకాడెమిక్ రచన, పాలసీ అనుసంధానంతో పాటు ఆధునిక బోధన పద్ధతులపై లోతైన అవగాహన అవసరమని యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీలోని ఫిలాసఫీ ప్రొఫెసర్ బాలగణపతి దేవరకొండ అన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ ( ఐసీఎస్ఎస్ఆర్) ఆర్థిక సౌజన్యంతో చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అండ్ హ్యుమానిటీస్ విభాగంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ అండ్ అదర్ ఇండియన్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ ఆధ్వర్యంలో "ఏ టూ వీక్ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్ ఫర్ ఫ్యాకల్టీ ఇన్ సోషల్ సైన్సెస్ అండ్ హ్యుమానిటీస్ ఆన్ ఎన్హ్యాన్సింగ్ మెథడోలాజికల్ ఎక్స్‌పర్టైజ్ అండ్ టెక్నాలజికల్ అడాప్షన్" అనే అంశంపై రెండు వారాల పాటు జరగనున్న కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీలోని ఫిలాసఫీ ప్రొఫెసర్ బాలగణపతి దేవరకొండ మాట్లాడుతూ గుణాత్మక–పరిమాణాత్మక పద్ధతులపై శిక్షణతోపాటు కేస్ స్టడీ, ఫీల్డ్ రిసెర్చ్ విధానాలపై మేథడాలజికల్ ట్రైనింగ్ అవసరమన్నారు. కొత్త సాఫ్ట్‌వేర్‌లపై ప్రాక్టికల్ ట్రైనింగ్, డేటా విజువలైజేషన్ టెక్నిక్స్‌ను అధ్యాపకులందరూ నేర్చుకోవాలన్నారు. రీసెర్చ్ ఆర్టికల్స్ నిర్మాణం, ప్లాగరిజం నివారణ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురణకు ప్రామాణిక ప్రమాణాలపై తగిన సూచనలు అందించారు. విద్యార్థుల కోసం మల్టీడిసిప్లినరీ కోర్సులను డిజైన్ చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎన్ఐసీ మాజీ డైరక్టర్ జనరల్ డాక్టర్ సీఎస్ఆర్ ప్రభు మాట్లాడుతూ విద్యారంగ మార్పుల గురించి, డిజిటల్ సాధనాల వినియోగం, మరియు సమాజంపై పరిశోధనల ప్రభావం వంటి అంశాలపై ప్రసంగించారు. నేటి విద్యావాతావరణంలో సామాజిక శాస్త్రాలు మరియు మానవిక శాస్త్రాల్లో పరిశోధన మరియు బోధన అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయన్నారు.

ఈ నేపథ్యంలో అధ్యాపకుల పద్ధతిశాస్త్ర నైపుణ్యాలను మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరచడం అత్యంత అవసరమన్నారు. ఈ కార్యక్రమం అధ్యాపకులు పరిశోధనా పని తీరు, బోధనా వ్యూహాలు, మరియు సాంకేతిక టూల్స్ వాడకంలో మేధస్సుతో కూడిన అభివృద్ధిని సాధించేలా ఉపయోగపడుతుంది. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఫ్రమ్... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. నరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) — బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు — గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) — స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు — సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455
జి.హిరన్మాయి (కన్నల్) — నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి — దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327
శేషగిరి రాజు — మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు — గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు — సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951
చెవుల రంగారావు — మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ — మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ — తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య — వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
జి.ఏలియా — ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
వి.వెంకటరెడ్డి — బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991
బి.సాంబశివరావు — రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ — దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు — పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు — రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ — ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ — నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ — శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి — నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
పి.మణికంఠ — మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ — మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898
పి.వెంకటేశ్వర్లు — దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ — వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ — గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538
షేక్ నాగూర్ — నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు — మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు — యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441
పి.ఆనంద్ — వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
నాగరాజు — మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913
రమేష్ — నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు — గుంటూరు రిపోర్టర్ సెల్ : 7396234032

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.